

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రావు

## గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

ములుగు, నవంబర్ 8 : రాష్ట్రంలో గడపగడపకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ములుగు మండల ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ పెరియాల రవీందర్‌రావు అన్నారు. బుధవారం ములుగు మండలం చిన్నతిమ్మాపూర్, వంటిమామిడి, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్‌రావు మాట్లాడుతూ అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణను ఆగం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుట్ర చేస్తున్నారని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ జయమ్మాఅర్జున్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గణేశ్‌గుప్తా, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు..**

ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ములుగు మండల ఎన్నికల సమన్వయకర్త పెరియాల రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రం ములుగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా అన్నివర్గాలు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువుదీరనున్నందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో గుబాళించిన గులాబీ

- నేడు నామినేషన్ వేయడానికి రానున్న సీఎం కేసీఆర్
- పార్టీ శ్రేణుల సంబురాలు
- కోటమైసమ్మ ఆలయం నుంచి ప్రజ్ఞాపూర్ వరకు భారీ బైక్ ర్యాలీ
- పాల్గొన్న మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్‌లో కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్ అర్బన్, నవంబర్ 8 : గజ్వేల్‌లో గులాబీ దండు గుబాళించింది. బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని ప్రధాన రహదారులు గులాబీమయంగా మారాయి. ఎక్కడ చూసినా టీఆర్‌ఎస్ కండువాలు, సీఎం కేసీఆర్ జెండాలు దర్శనమిచ్చాయి. మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపర్చారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, 20 వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గజ్వేల్ కోటమైసమ్మ ఆలయం నుంచి ఇందిరా పార్కు మీదుగా ప్రజ్ఞాపూర్ వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో 3వేలకు పైగా బైక్‌లపై కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. జై కేసీఆర్, జై బీఆర్‌ఎస్ నినాదాలతో మున్సిపాలిటీ మార్మోగింది.

**ప్రతిపక్షాలకు ముచ్చెమటలు..**

సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడంతో ప్రతిపక్షాలకు ఏం చెప్పి ప్రచారం చేయాలో అర్థంకాక ముచ్చెమటలు పడుతున్నాయని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బైక్ ర్యాలీలో వారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ అద్భుతమైన అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు ఎవరూ సాటిరారన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ కంటే ముందు ఎంతోమంది ఎమ్మెల్యేలుగా వచ్చిపోయారని, సీఎం కేసీఆర్ చేసినంతగా అభివృద్ధి పనులు ఎవరూ చేయలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వారి అధిష్టానం ఇచ్చే డబ్బుల కోసం కక్కుర్తిపడి సీఎం కేసీఆర్‌పై పోటీ చేయడమే తప్ప సాధించేదేమీలేదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మికులు వేసినా లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో కేసీఆర్ గెలవడం ఖాయమన్నారు. ర్యాలీలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేశ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నేతి సంతోష్, ఆత్మకమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, రహీం, అల్వాల బాలేశ్, అత్తెల్లి శ్రీనివాస్, బొగ్గుల చందు, బబ్బూరి రజిత, బాలమణీశ్రీనివాస్‌రెడ్డి, కూరాకుల శ్రీనివాస్, నాయకులు మల్లేశం, కిషన్‌రెడ్డి, గుంటుక రాజు, మర్కం టి కనకయ్య, రవీందర్, శివకుమార్, శ్రీధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరుణాభూపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింగరావు, నిమ్మ రమేశ్, ఆర్‌కే శ్రీను, పులి బాల్‌చంద్రం, జక్కుల శ్రీనివాస్ ముదిరాజ్, నర్సింహులు, శ్రీనివాస్, సత్యనారాయణ, నరేశ్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఎగిరేది గులాబీ జెండానే..



కొండపాకలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి) నవంబర్ 8 : గజ్వేల్‌లో ఎగిరేది గులాబీ జెండానే అని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ అన్నారు. బుధవారం కొండపాకలో సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్యతో కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు తప్ప మరో పార్టీకి చోటు లేదన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్‌గౌడ్, ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ పద్మానరేందర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బాలచందర్‌గౌడ్, కనకయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు బూర్గుల సురేందర్, మిద్దె శంబయ్య, ఆత్మకమిటీ డైరెక్టర్లు సున్నం భాస్కర్, చిరంజీవి, ఎంపీటీసీలు అనసూయ కనకరాములు, లక్ష్మీకనకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాములు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి పార్టీకే పట్టం కడదాం

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : ఇంటి పార్టీ బీఆర్‌ఎస్‌కే పట్టం కడదామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో అన్నివర్గాలకు సముచిత న్యాయం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోలా సద్గుణారవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తూమ్ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ముద్దాపూర్‌లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, దేవీరవీందర్ నాయకులు

## అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కే మా మద్దతు

**సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన రజక సంఘం నాయకులు**



గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు మద్దుతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భూంరెడ్డికి అందజేస్తున్న రజక సంఘం నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 8 : అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో మళ్లీ గెలిపిస్తామని గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం ముఖ్యనాయకులు తెలిపారు. బుధవారం గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్స్‌లో నియోజకవర్గస్థాయి రజక సంఘం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ర్యాగల దుర్గయ్య, రాంగారి శ్రీధర్, ఎల్లేశ్, టెంట్‌హౌజ్ నర్సింహులు, రాంగారి శివరాజయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్న కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని రజక సంఘం నాయకులు కలిసి తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రజకులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. సంక్షేమ పథకాల్లో రజకులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించి రాష్ట్రాన్ని సాధించారన్నారు. కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి, ఆయా మండలాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

### గజ్వేల్‌లో ప్రతిపక్షాలకు చోటు లేదు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 8 : గజ్వేల్‌లో ప్రతిపక్షాలకు చోటు లేదని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కొండపాక మండలం బందారం నుంచి రైతు బంధు సమితి మండల కో-ఆర్డినేటర్ దుర్గయ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రతాప్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో నాయకులు కొలుపుల నాగరాజు, బట్ట భాను, రేగళ్ల నవీన్, కొమురవెల్లి బాలాజీ, పీరిల్ల అనిల్, కొలుపుల పరశురాములు, రాజుగౌడ్, బట్ట రాజు ఉన్నారు. కార్యక్రమంలో బందారం ఉపసర్పంచ్ వెంకటేశ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్, నరేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్, నవంబర్ 8: బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా అన్ని సర్వేలు ఉన్నాయని, తప్పకుండా తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బంగ్లావెంకటాపూర్‌లో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో కేసీఆర్ సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, కుల సంఘ భవనాలు నిర్మించుకున్నామని చెప్పారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం పక్కా

ఎన్నికల్లో కేసీఆర్‌కు అత్యధిక మెజార్టీ ఖాయమని, అందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మధు, ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, రైతుబంధు సమితి సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రావు, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



దివ్యాంగుడిని ఓటు అడుగుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు